VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ డిసెంబర్ 13 శుక్రవారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 140

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



2లో..

## 18 ఏళ్లకే ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా నిలిచిన భారతీయుడు

పిన్నవయస్సులో ఛాంపియన్‌గా అవతరించిన గుకేశ్

గుకేశ్‌కు రాష్ట్రపతి, ప్రధాని అభినందనలు

మన దేశం గర్వపడేలా చేశారంటూ రాష్ట్రపతి ట్వీట్

గుకేశ్ పేరు సుస్థిరంగా నిలుస్తుందన్న ప్రధాని మోదీ

## జర్నలిస్టను నేను కొట్టడం తప్పే



2లో..

మీడియాపై దాడి చేయాలని నేను అనుకోలేదు

ఆరోజు చీకట్లో ఈ ఘటన జరిగింది

మీడియా ముసుగులో నాపై దాడికి అవకాశం ఉందని ఆలోచించా

జర్నలిస్టుకి తగిలిన దెబ్బకు నేను చాలా బాధపడుతున్నా

ఆ మీడియా ప్రతినిధి నా తమ్ముడు లాంటివాడు

అతని ఫ్యామిలీ గురించి నేను ఆలోచిస్తున్నా

కానీ.. నా ఫ్యామిలీ గురించి ఆలోచించేది ఎవరు?

నేను కేవలం సినిమాల్లో మాత్రమే నటిస్తా

జీవితంలో నటించను.. ఆ అవసరం కూడా నాకు లేదు

మరో ఆడియో వదిలిన మోహన్ బాబు

# 'లగచర్ల' రైతుకు సంకెళ్లు



3లో

వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి కేసులో నిందితుడు, రైతు హీర్యానాయక్‌ను సంగారెడ్డి జైలు నుంచి సంకెళ్లతో ఆసుపత్రికి తరలించడం తీవ్ర విమర్శలకు దారితీసింది.

ఛాతీ నొప్పి అనడంతో బేడీలతో జైలు నుంచి సంగారెడ్డి ఆసుపత్రికి తరలింపు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్.. తక్షణ విచారణకు ఆదేశం

సంగారెడ్డి జైలర్ సస్పెన్షన్

జైలు సూపరింటెండెంట్ సంతోష్‌రాయ్‌పై శాఖాపరమైన చర్యల కోసం లేఖ

## వన్ నేషన్ వన్ ఎలక్షన్



**జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం**

**పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు సిద్ధమైన కేంద్రం**

**న్యూఢిల్లీ:** జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోద్రముద్ర వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జమిలి దిశగా కేంద్రం తీవ్రంగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు రెడీ అవుతోంది. పార్లమెంట్ %శీ% పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు.. అవిపూర్తైన వందరోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు. జమిలి ఎన్నికలు.. అంటే.. వన్‌నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు.. మిగిలిన ఐదేళ్లూ పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు. 1952లో తొలి సాధారణ ఎన్నికల నుంచి 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే తర్వాతి కాలంలో సుస్థిర ప్రభుత్వాలు

ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం వంటి కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ,

అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. జమిలి ఎన్నికలు

జరగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని కోవింద్ కమిటీ చెప్పింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2),

ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబంధించి పలు సవరణలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అభివృద్ధి పనులకు అనుమతులిప్పించండి

దిల్లీ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం దిల్లీలో ముగ్గురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. బంధువుల వివాహ కార్యక్రమం నిమిత్తం రాజస్థాన్‌కు వెళ్లిన ఆయన.. గురువారం సాయంత్రం దిల్లీకి చేరుకున్న వెంటనే కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రహదారులు, భవనాల శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమైన రహదారులు, మెట్రో రైలు ప్రాజెక్టు, సింగరేణికి బొగ్గు గనులు, కేంద్రీయ విద్యాలయాల కేటాయింపు గురించి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో వివిధ రకాల అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వ మద్దతు సాధనకు కృషి చేయాలని కిషన్‌రెడ్డిని సీఎం కోరారు. ప్రాంతీయ రింగు రోడ్డు(ఆర్ఆర్ఆర్), హైదరాబాద్ మెట్రో రెండో దశతో పాటు హైదరాబాద్, వరంగల్‌లలో సీవరేజీ, భూగర్భ డ్రైనేజీ ప్రణాళికలు, సింగరేణికి బొగ్గు గనుల కేటాయింపు అంశాలు వారి మధ్య చర్చకొచ్చాయి. మొత్తం రూ.1,63,559.31 కోట్ల విలువైన ప్రాజెక్టుల విషయంలో కేంద్రం నుంచి సహకారం అందేలా చూడాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. "ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం భూసేకరణను



రూ.1.63 లక్షల కోట్ల ప్రాజెక్టుల పూర్తికి సహకరించండి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి వినతి

ఆర్ఆర్ఆర్, మెట్రో రెండో దశ, మూసీ రివర్‌ఫ్రంట్‌లపై ఆయనతో చర్చ

గడ్కరీ, ధర్మేంద్ర ప్రధాన్‌లతోనూ ముఖ్యమంత్రి భేటీ

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. దీనిపై త్రైపాక్షిక ఒప్పందం పూర్తయినా ఇప్పటివరకు ఎన్‌హెచ్ఏఐ అనుమతి ఇవ్వలేదు. దక్షిణ భాగానికీ అనుమతి రాలేదు. ఆర్ఆర్ఆర్‌తో పాటు రేడియల్ రోడ్లు పూర్తయితే ఫార్మా పరిశ్రమలతో పాటు ఇండస్ట్రియల్ హబ్‌లు, లాజిస్టిక్ పార్కులు, రిక్రియేషన్ పార్కుల వంటివి అభివృద్ధి చెందుతాయి. రూ.34,367.62 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న ఆర్ఆర్ఆర్‌ను రెండువైపులా పూర్తిచేయడానికి వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న అనుమతులన్నీ ఇప్పించేందుకు కృషి చేయండి" అని రేవంత్‌రెడ్డి కోరారు. "మెట్రో ఫేజ్-2లో భాగంగా నాగోలు నుంచి శంషాబాద్ విమానాశ్రయం, రాయదుర్గం నుంచి కోకాపేట నియోపోలిస్, ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట, మియాపూర్-పటాన్‌చెరు, ఎల్‌బీనగర్-హయత్‌నగర్ మధ్య మొత్తం 76.4 కి.మీ. నిర్మాణానికి రూ.24,269 కోట్ల వ్యయమవుతుందని అంచనా. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 వాటాతో చేపట్టేందుకు కేంద్రం నుంచి సహకారం అందించాలి.

మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టనున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణశాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ఇప్పటికే కోరాం. ఆ భూముల బదలాయింపుతో పాటు గాంధీ సరోవర్ నిర్మాణం, మూసీ సీవరేజీ ప్రాజెక్టులు, 11 హెరిటేజ్ వంతెనల నిర్మాణం, ఇతర పనులకు రూ.14,100 కోట్లు వ్యయమవుతాయని అంచనా. నిధుల మంజూరుతో పాటు అనుమతులకు కేంద్రం తరపున సహకారం అందించాలి.



2లో..

## విద్యాలయాల వసతుల కల్పనలో కాంగ్రెస్ విఫలం

చలికివణుకుతున్న విద్యార్థులు : ఎమ్మెల్సీ కవిత



2లో..

## తిరుపతిలో భారీ వర్షం

జాగ్రత్తగా ఉండాలని ప్రయాణికులకు అధికారుల సూచన

## ఛత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

12మంది మావోయిస్టులు మృతి



2లో..

## సోరస్, అదానీ అంశాలపై పార్లమెంట్‌లో గందరగోళం



2లో..

## ప్రార్థన స్థలాలపై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వొద్దు

మతపరమైన ప్రదేశాలపై, ముఖ్యంగా మసీదులు, దర్గాల విషయంలో దేశంలో ఏ న్యాయస్థానం కొత్తగా ఎలాంటి వ్యాజ్యాలను స్వీకరించరాదని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇప్పటికే పెండింగులో ఉన్నవాటిపై ఎలాంటి మధ్యంతర, లేదా తుది ఉత్తర్వులను ఇవ్వరాదని స్పష్టంచేసింది.



2లో

## రైతుకు బేడీలు వేయడం అమానవీయం

రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనం

లగచర్ల రైతులకు అండగా ఉంటాం

గవర్నర్ కూడా అంశంపై విచారణకు ఆదేశించాలి

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్: గుండెపోటుకు గురయిన లగచర్ల గిరిజన రైతు హీర్యా నాయక్‌కు బేడీలు వేయడం అమానవీయం, రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. జైలులో ఉన్న రైతు బిడ్డ హీర్యా నాయక్‌కు నిన్న గుండెల్లో నొప్పి వస్తే.. వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కుటుంబసభ్యులకు చెప్పకుండా, బయటకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. ఆస్పత్రికి తరలించకుండా.. చికిత్స అందించకుండా అమానవీయంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జైలులో ఉన్న లగచర్ల రైతు హీర్యా నాయక్ గుండెపోటుకు గురవగా అతడిని బేడీలతోనే ఆస్పత్రికి తరలించడం తీవ్ర దుమారం రేపిన

మిగతా 2లో



వేగుచుక్క

# తిరుపతిలో భారీ వర్షం

**జాగ్రత్తగా ఉండాలని ప్రయాణికులకు అధికారుల సూచన**

తిరుమల:తిరుపతిలో గురువారం భారీ వర్షం కురిసింది. వర్షం కురవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. చలి తీవ్రత కూడా పెరిగింది. తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే ఘాట్ రోడ్లపై వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు హితవు చెప్పారు. కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో సిబ్బంది అప్రమత్తం అయ్యారు. పాప వినాశనం, శ్రీవారి పదాలకు వెళ్లే మార్గాలను తాత్కాలికంగా మూసివేశారు. గో గర్భం, పాప వినాశం పూర్తిగా నిండిపోయి బయటకు నీరు ఔట్ ఫ్లో అవుతున్నది. భారీగా కురిసిన వర్షం వల్ల తిరుపతి వీధులు జలమయం అయ్యాయి. గొల్లవానిగుంట, లక్ష్మీపురం కూడలి తదితర లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ప్రవహిస్తున్నది. వెస్ట్ చర్చి చౌరస్తాలోని రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతం వర్షపు నీటితో నిండిపోవడంతో అధికారులు వాహనాలను దారి మళ్లించారు.

# విద్యాలయాల వసతుల కల్పనలో కాంగ్రెస్ విఫలం

**చలికివణుకుతున్న విద్యార్థులు : ఎమ్మెల్సీ కవిత**

హైదరాబాద్: రాష్ట్రంలో గురుకులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేదని, దీంతో విద్యార్థులు చలికి వణుకుతున్నారని బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాలయాల్లో వసతులు కల్పించడంలో రేవంత్ సర్కార్ విఫలమైందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. కష్టాల కడలిలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలు కొట్టుమిట్టాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులు దుప్పట్లు లేక చలికి వణికిపోతూ నేలపైనే నిద్రిస్తున్నారని, చన్నీటితో స్నానం చేస్తున్నారన్నారు. ఇది ప్రభుత్వ చేతగానితనానికి, అసమర్థతకు నిదర్శనమని మండిపడ్డారు. కేవలం జగిత్యాల జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఇదే రకమైన పరిస్థితులు ఉన్నాయని చెప్పడంలో సందేహం లేదన్నారు. ఆడబిడ్డలు చదువుతున్న పాఠశాల్లో అన్ని వసతులు కల్పించాలని, తగిన విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం సారంగాపూర్ కస్తూర్బా విద్యాలయంలో తొమ్మిది మంది విద్యార్థినులు అస్వస్థత చెందగా, అందులో ముగ్గురిని స్థానిక దవాఖానకు, మరో ఆరుగురిని జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్స అనంతరం కోలుకోవడంతో సాయంత్రం ఇండ్లకు పంపించిన విషయం తెలిసిందే. మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన బాలికల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ జరిగింది. దీంతో 15 మంది విద్యార్థినులు దవాఖానలో చేరారు.

# ఛతీస్‌ఘఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 12మంది మావోయిస్టులు మృతి

బస్తర్: ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. దంతేవాడ, నారాయణపూర్ సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ అడవుల్లో భద్రతా సిబ్బంది మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టులు మరణించారు. గురువారం ఉదయం 3 గంటల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని బస్తర్ పోలీసులు వెల్లడించారు. కూంబింగ్‌లో నారాయణపూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగాల్ జిల్లా భద్రతా బలగాలతోపాటు డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. కాగా, నవంబర్ 30న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరులో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు.

# సోరస్, అదానీ అంశాలపై పార్లమెంట్‌లో గందరగోళం

**న్యూఢిల్లీ:** లోక్‌సభలో గురువారం కూడా గందరగోళం నెలకొన్నది. సభ ప్రారంభమైన క్షణం నుంచి అధికార, విపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. దీంతో సభను మధ్యాహ్నం ఒంటి గంట వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత మరోసారి 2 గంటల వరకు వాయిదా వేశారు. అమెరికా వ్యాపారవేత్త జార్జ్ సోరస్‌తో కాంగ్రెస్ పార్టీకి లింకు ఉన్నట్లు బీజేపీ ఆరోపించగా, అదానీ అంశంపై చర్చ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఇరు వైపుల సభ్యుల నినాదాలతో సభ హోరెత్తింది. ప్రశ్నోత్తరాల సమయం పూర్తి అయిన తర్వాత.. జీరో అవర్‌లో ప్రతిష్టంభన మొదలైంది. ఎంపీ జ్యోతిమణి మాట్లాడుతూ.. ఓ వ్యాపారవేత్తకు, బీజేపీకి లింకులు ఉన్నట్లు ఆరోపించారు. అయితే ఆ వ్యాపారవేత్త పేరును రికార్డుల్లో చేర్చడం లేదని ప్రభుత్వం తెలిపింది. దీంతో విపక్ష సభ్యులు ఆందోళన ఉధృతం చేశారు. కాంగ్రెస్ నేతలకు, జార్జ్ సోరస్‌కు లింకులు ఉన్నట్లు బీజేపీ నేత నిశికాంత్ దూబే ఆరోపించారు. ఇండియాను నిర్వీర్యం చేసేందుకు సోరస్, కాంగ్రెస్ కలిసి పనిచేస్తోందని విమర్శించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లారు. బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తొలుత ఒంటి గంట, ఆ తర్వాత రెండు గంటల వరకు సభను వాయిదావేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిల్లీ పర్యటన పలువురు కేంద్రమంత్రులతో భేటీ

## కేంద్రమంత్రి కిషన్? రెడ్డితో సీఎం భేటీ

## రాహుల్? గాంధీతో భేటీ అయ్యే అవకాశం

**న్యూఢిల్లీ,:** సీఎం రేవంత్ రెడ్డి దిల్లీ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్? రెడ్డితో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?ను కూడా రేవంత్ రెడ్డి కలిశారు. దిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్? పార్టీ అగ్రనేత రాహుల్? గాంధీతో పాటు సీనియర్? నేతలను కూడా ఆయన కలిసే అవకాశం ఉంది. పీసీసీ కార్యవర్గం ఎంపిక, మంత్రివర్గ విస్తరణ అంశాలపై అధిష్ఠానంతో చర్చించే ఛాన్స్ ఉంది. రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్? ఎంపీలతో ఇవాళ రాత్రి రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించి పార్లమెంట్?లో ప్రస్తావించాల్సిన అంశాలపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది.

# రైతుకు బేడీలు వేయడం అమానవీయం

విషయం తెలిసిందే. ఈ అంశాన్ని ఖండిస్తూ హైదరాబాద్‌లోని నంది నగర్‌లో ఉన్న తన నివాసంలో కేటీఆర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తోందని.. బేడీలు వేసి అవమానించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా లగచర్ల రైతులకు తాము అండగా ఉంటామని ప్రకటించారు. 'హీర్యా నాయక్‌తోపాటు లగచర్ల రైతులు రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం బాగాలేదని.. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయి' అని కేటీఆర్ వివరించారు. రైతుబిడ్డకు బేడీలు వేసి అన్యాయంగా.. అమానవీయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆసుపత్రికి తీసుకువచ్చింది. స్ట్రెచర్‌పై.. అంబులెన్స్‌లో తీసుకురావాల్సిన మనిషిని బేడీలు వేసి తీసుకువచ్చారు. ఇంతటి దుర్మార్గమైన అమానవీయమైన ప్రవర్తన క్షమార్హం కాదు' అని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. 'ఇలా చేయడం రాజ్యాంగంలోని 14, 16, 19 ఆర్టికల్స్ ప్రకారం వారి హక్కులను హరించడమే. కొత్త క్రిమినల్ చట్టం బీఎన్ఎస్ఎస్ ప్రకారం కూడా.. పోలీస్ మాన్యువల్స్, జైల్ మాన్యువల్స్ ప్రకారం



అండర్ ట్రావెల్స్ ఖైదీల హక్కులను హరించడమే' అని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. 'హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించాలి. గవర్నర్ కూడా ఈ అంశంపై విచారణకు ఆదేశించాలి' అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. 'రైతులను వేధిస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం జైపూర్‌లో విందులు.. వినోదాలలో జల్సాలు చేసుకుంటూ చిందులు వేస్తున్నారు. కానీ తెలంగాణ గిరిజన రైతులు మాత్రం జైళ్లలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు' అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి హృదయం ఉంటే గిరిజనుల పట్ల ప్రేమ ఉంటే వెంటనే కేసులు రద్దు చేయాలని రేవంత్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 'మేము చెప్పిందే నడవాలని అహంకారంతో రేవంత్ రెడ్డి ఆయన సోదరులు గిరిజన రైతన్నల ప్రాణాలు తీస్తున్నారు' అని ఆరోపించారు. 'నా మాట వినలేదు అనే ఏకైక కారణంతోనే లగచర్ల రైతులపై రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు' ని తెలిపారు. బేషజాలకు పోకుండా గిరిజన రైతులపై అక్రమ కేసులను వెనక్కి తీసుకొని జైలు నుంచి విడిపించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. 'రేవంత్ రెడ్డి మాత్రం కక్షపూరితంగా రైతులపై కేసులు పెట్టించారు. ఆయన అహంకారం దెబ్బతిన్నదని, ప్రతిష్టకు తీసుకొని అదే రోజు 17 మంది రైతన్నలను అరెస్ట్ చేయించారు' అని గుర్తుచేశారు. అదుపులోకి తీసుకున్న రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ టార్చర్ చేశారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు.

# ప్రార్థన స్థలాలపై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వొద్దు

దిల్లీ: మతపరమైన ప్రదేశాలపై, ముఖ్యంగా మసీదులు, దర్గాల విషయంలో దేశంలో ఏ న్యాయస్థానం కొత్తగా ఎలాంటి వ్యాజ్యాలను స్వీకరించరాదని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇప్పటికే పెండింగులో ఉన్నవాటిపై ఎలాంటి మధ్యంతర, లేదా తుది ఉత్తర్వులను ఇవ్వరాదని స్పష్టంచేసింది. తాము తిరిగి ఆదేశించేవరకు దీనిని పాటించాలని తెలిపింది. వారణాసిలోని జ్ఞానవాపి, మథురలోని షాహీ ఈద్గా, సంభల్‌లోని షాహీ జామా మసీదు సహా 10 మసీదులపై వివిధ హిందూ సంస్థలు దాఖలు చేసిన సుమారు 18 వ్యాజ్యాలు పెండింగులో ఉన్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్‌ల ధర్మాసనం గురువారం ఈ మేరకు ఆదేశాలు వెలువరించింది. నాలుగు వారాల్లో కేంద్రం స్పందించాలి

ప్రార్థన స్థలాల (ప్రత్యేక నిబంధనల) చట్టం-1991ను సవాల్ చేస్తూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ సహా ఆరుగురు దాఖలు చేసిన



పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ చట్టానికి అనుకూలంగా, వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాలపై 4 వారాల్లో స్పందన తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. దానిపై ఇతర పక్షాలు ప్రతిస్పందన దాఖలు చేయటానికి అక్కడినుంచి మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఆ తర్వాత ఈ విషయంపై తదుపరి విచారణ చేపట్టనున్నట్లు సీజేఐ ధర్మాసనం తెలిపింది. ఏదైనా ప్రార్థనా స్థలాన్ని ఇంకో మతానికి ఇవ్వడాన్ని 1991 చట్టం నిషేధిస్తుంది. 1947 ఆగస్టు 15 నాటికి ఒకచోట ఉన్న ఏ ప్రార్థనా స్థలమైనా అలాగే కొనసాగేందుకు ఇది అనుమతిస్తుంది. అయోధ్యలో రామజన్మభూమి- బాబ్రీ మసీదు వివాదాన్ని మాత్రం ఈ చట్టం పరిధి నుంచి మినహాయించారు. మతసామరస్యాన్ని కాపాడేందుకు

ఈ చట్టాన్ని

కొనసాగించాలని, ఒకనాటి ఆలయాలను పాలకులు కూలగొట్టి వాటిపై మసీదులు నిర్మించారని హిందూ సంస్థలు చెబుతున్న అన్ని మసీదులను కాపాడాలని పలు పిటిషన్లు దాఖలయ్యాయి. 1991 చట్టం చట్టబద్ధత, పరిధి, విధివిధానాలన్నింటినీ తాము పరిశీలించదలచుకున్నామని, అందువల్ల తదుపరి ఉత్తర్వులిచ్చేవరకు వేరే న్యాయస్థానాలేవీ దీనిలో వేలుపెట్టకుండా చూసేందుకే తాజా ఆదేశాలు వెలువరిస్తున్నామని సీజేఐ ధర్మాసనం తెలిపింది.

# 18 ఏళ్లకే ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా నిలిచిన భారతీయుడు


న్యూఢిల్లీ): భారత యువ గ్రాండ్ మాస్టర్ గుకేశ్ ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా అవతరించాడు. చివరిదైన 14వ గేమ్‌లో చైనాకు చెందిన లిరెన్‌ను ఓడించిన గుకేశ్ ప్రపంచ ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నాడు. అత్యంత చిన్న వయసులో 18 ఏళ్లకే గుకేశ్ ఈ ఘనత సాధించి చరిత్ర సృష్టించాడు. మొత్తం 14 గేమ్‌లలో గుకేశ్ 3, లిరెన్ 2 గేమ్‌లో విజయం సాధించారు. తొమ్మిది గేమ్‌లు డ్రా అయ్యాయి. ఈ క్షణం కోసం తాను పదేళ్లుగా కలలు కన్నానని గుకేశ్ అన్నాడు. తన కల నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నాడు. ఈ విజయాన్ని తాను ఊహించలేదని, ఈ ఘనత సాధించగానే భావోద్వేగానికి లోనయ్యానన్నాడు. తన దృష్టిలో లిరెన్ నిజమైన ప్రపంచ ఛాంపియన్ అని పేర్కొన్నాడు. లిరెన్‌కు అతను ధన్యవాదాలు



తెలిపాడు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌గా నిలిచిన గుకేశ్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. ఎక్స్ వేదికగా వారు ట్వీట్ చేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ గెలిచిన అతి పిన్న వయస్కుడిగా నిలిచినందుకు గుకేశ్‌కు హృదయపూర్వక అభినందనలు... మన దేశం గర్వపడేలా చేశారంటూ రాష్ట్రపతి ట్వీట్ చేశారు. గుకేశ్ విజయం చారిత్రాత్మకమైనది... ఎంతోమంది యువతకు ప్రేరణనిచ్చేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గుకేశ్ అద్భుతమైన విజయం సాధించారని ప్రశంసించారు. అతడి అసమాన ప్రతిభ, కృషి, సంకల్పాల ఫలితమే ఈ విజయమని పేర్కొన్నారు. ఈ విజయం చెస్ చరిత్రలో గుకేశ్ పేరును సుస్థిరం చేయడమే కాకుండా లక్షలాది మంది యువతకు గొప్ప కలలు కనేందుకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. కాగా, చెస్‌కు, భారత్‌కు, డబ్ల్యుసీఏకు, తనకూ ఇది గర్వించదగ్గ విషయమని విశ్వనాథన్ ఆనంద్ పేర్కొన్నారు.

# జర్నలిస్ట్‌ను నేను కొట్టడం తప్పే

హైదరాబాద్,: జల్‌పల్లిలోని తన నివాసంలోకి మంచు మనోజ్ వెంట చొరబడిన జర్నలిస్ట్‌పై దాడి చేయడం తప్పేనని సీనియర్ నటుడు మోహన్ బాబు అంగీకరించారు. మంచు ఫ్యామిలీలో గత ఐదు రోజుల నుంచి వివాదం కొనసాగుతుండగా.. మంగళవారం రాత్రి గేట్లు తోసుకుంటూ తన అనుచరులు, మీడియా సభ్యులతో కలిసి మంచు మనోజ్ ఇంట్లోకి ప్రవేశించాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన మోహన్ బాబు ముందు మైక్ పెట్టిన ఒక జర్నలిస్ట్.. 'ఈ ఇష్యూపై మీరు ఏం చెప్తారు?' అని ప్రశ్నించారు. దాంతో సహనం కోల్పోయిన మోహన్ బాబు.. ఆ మైక్‌ను తీసుకుని జర్నలిస్ట్‌పై దాడి చేశారు. ఈ ఘటనలో జర్నలిస్ట్ తలకి గాయమై ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. జర్నలిస్ట్‌పై దాడి తర్వాత మోహన్ బాబు కూడా అస్వస్థతకి గురై.. ఆసుపత్రిలో చేరి చికిత్స అనంతరం గురువారం డిశ్చార్జ్ అయ్యారు. ఈ క్రమంలో ఇంటికి వెళ్లిన మోహన్ బాబు.. ఒక ఆడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇందులో ఫ్యామిలీ వివాదంపై క్లారిటీ ఇవ్వడంతో పాటు జర్నలిస్ట్‌పై దాడి, దానికి గల కారణాన్ని కూడా మంచు మోహన్ బాబు వెల్లడించారు. దాడి ఘటనపై చింతిస్తున్నట్లు కూడా ఆయన చెప్పుకొచ్చారు. "మీడియాపై దాడి చేయాలని నేను అనుకోలేదు. ఆరోజు చీకట్లో ఈ ఘటన జరిగింది. మీడియా ముసుగులో నాపై దాడి చేసే అవకాశం ఉందని ఆలోచించా.. జర్నలిస్ట్‌కి తగిలిన దెబ్బకు నేను



చాలా బాధపడుతున్నాను. ఆ మీడియా ప్రతినిధి నా తమ్ముడు లాంటివాడు.. అతని ఫ్యామిలీ గురించి నేను ఆలోచిస్తున్నాను. కానీ.. నా ఫ్యామిలీ గురించి ఆలోచించేది ఎవరు? నేను కేవలం సినిమాల్లో మాత్రమే నటిస్తాను. నిజ జీవితంలో నటించను.. ఆ అవసరం కూడా నాకు లేదు" అని మంచు మోహన్ బాబు వెల్లడించారు. 'నా ఇంట్లోకి చొరబడి నా ప్రశాంతతని దెబ్బతీశారు. ఒకవేళ నేను నా ఇంటి గేటు బయట అలా దాడి చేసి ఉంటే నాపై కేసులు పెట్టి అరెస్ట్ చేసుకోవచ్చు. అంతెందుకు నేనే పోలీస్ స్టేషన్‌కి వెళ్లి లొంగిపోతా. మా కుటుంబంలోని సమస్యని పరిష్కరించుకోవడానికి ఎవరూ మధ్యవర్తులు అవసరం లేదు. మేము కూర్చొని మాట్లాడుకుని .. సమస్యని పరిష్కరించుకుంటాం" అని మంచు మోహన్ బాబు ధీమా వ్యక్తం చేశారు. "మీడియాలో కేవలం నేను కొట్టిన విషయాన్నే ప్రస్తావిస్తున్నారు. నిజమే.. నేను అలా కొట్టడం తప్పే. కానీ.. ఏ సందర్భంలో కొట్టానో ఆలోచించాలి

కదా? నేను ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాను. అవన్నీ వదిలేసి.. కేవలం కొట్టిన విషయాన్నే పదే పదే ప్రస్తావిస్తున్నారు" అని మంచు మోహన్ బాబు మండిపడ్డారు. జల్‌పల్లిలో ప్రైవేట్ బౌన్సర్లతో మంచు మనోజ్, మంచు విష్ణు అక్కడ భయానక వాతావరణ సృష్టించారు. దాంతో ఇప్పటికే ఈ ఇద్దరిపై సొంత పూచీకత్తుతో బైండోవర్ చేసిన పోలీసులు.. మోహన్ బాబుని కూడా విచారణకి పిలిచారు. కానీ.. తెలంగాణ హైకోర్టు నుంచి డిసెంబరు 25 వరకూ పోలీసుల విచారణ నుంచి మోహన్ బాబు మినహాయింపు తెచ్చుకున్నారు.

# రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్

లోకేష్ స్పష్టం చేశారు. అయితే.. కూటమి ప్రభుత్వ 6 నెలల పాలనపై వైసీపీ ఘాటైన విమర్శలు చేస్తోంది. చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని.. ప్రజలు మోసం చేశారని ఆరోపిస్తోంది. 'ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు చంద్రబాబు తూట్లు పొడిచారు. అన్ని వర్గాలను నమ్మించి అధికారంలోకి వచ్చాక నయవంచనకు పాల్పడ్డారు. మహిళలు, రైతులు, పిల్లలు, నిరుద్యోగులను నిలువునా ముంచారు. డైవర్షన్ పాలిటిక్స్‌తో కాలక్షేపం చేస్తున్నారు' అని వైసీపీ ఆరోపిస్తోంది. 'రైతులకు ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం హామీని నెరవేర్చలేదు. ప్రతి మహిళకి ఏడాదికి రూ.18,000 సాయం.. ఉచిత బస్సు ప్రయాణం లేదు. తల్లికి వందనం, యువతకు నిరుద్యోగ భృతిని అమలు చేయడం లేదు. చంద్రబాబు ఆరు నెలల పాలనలో అన్నీ మోసాలే కనిపిస్తున్నాయి. స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.15 వేలు.. కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి ఇస్తాం అని చెప్పారు. 46 లక్షల మంది తల్లుల ఎదురుచూస్తున్నారు' అని వైసీపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.'ప్రతి రైతుకు ఏటా రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం చేస్తామన్నారు. వాటి కోసం 54 లక్షల మంది రైతన్నల ఎదురుచూస్తున్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు. ఇప్పటికే రెండు సిలిండర్లు ఎగనామం పెట్టారు. నెలకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి కోసం లక్షలాది మంది ఎదురుచూస్తున్నారు' అని కూటమి ప్రభుత్వం పాలనపై వైసీపీ ఫైర్ అవుతోంది.

# రాజధాని అభివృద్ధికి అడుగులు

అమరావతి: రాజధాని అభివృద్ధి కోసం ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు భారీగా నిధులు మంజూరు చేసింది. అమరావతిని గ్రీన్ అండ్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడానికి రుణం మంజూరు చేసినట్టు ఏడీబీ స్పష్టం చేసింది. మొత్తం 121.97 బిలియన్ల జపనీస్ యెన్‌లను మంజూరు చేసినట్టు ఏడీబీ వెల్లడించింది. రాజధాని నిర్మాణానికి నిధులను సమకూర్చుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నిధులు సమకూర్చుకునేందుకు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ఈ నేపథ్యంలో.. వివిధ బ్యాంకుల నుంచి రూ. 15 వేల కోట్లు రుణం తీసుకునేలా వెసులుబాటు కల్పిస్తూ.. కేంద్రం బడ్జెట్‌లో ఆమోదం తెలిపింది. రూ. 15,000 కోట్లలో ప్రపంచబ్యాంకు, ఏడీబీ కలిసి రూ. 13,500 కోట్లను రుణంగా ఇస్తున్నాయి. మిగతా మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చనుంది. రూ. 13,500 కోట్ల రుణాన్ని ఐదేళ్లపాటు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఐదేళ్ల తర్వాత చెల్లింపు మొదలవుతుంది. ఆరు నెలలకు ఒక వాయిదా చొప్పున 23 సంవత్సరాలపాటు రుణం చెల్లించాలి. నిధులతో ప్రభుత్వం కీలక పనులు చేపట్టనుంది. అమరావతి ప్రాంతాన్ని గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దడానికి, ఆ ప్రాంత వాసుల జీవన ప్రమాణాలు పెంచడానికి, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి, ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చిన రైతులకు మేలు చేయడానికి, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఈ నిధులను ప్రభుత్వం వినియోగించనుంది.ఈ రుణం మంజూరుపై ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఇండియా కంట్రీ డైరెక్టర్ మియో ఓకా కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రీన్ ఫీల్డ్ నగరాలను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయిస్తున్నట్టు వివరించారు. భవిష్యత్తులోను మరిన్ని నగరాల అభివృద్ధి జరగబోతోందని.. వాటికి అమరావతి రోల్ మాడల్‌లో మారబోతోందని వ్యాఖ్యానించారు.గ్రీన్ అండ్ స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా.. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. పచ్చని ప్రదేశాలు ఉండేలా చూస్తారు. నీరు, పారిశుద్ధ్య సేవలు, తక్కువ కార్బన్ రవాణా సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తారు. వరద ప్రమాదాలను తగ్గించడానికి డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరుస్తారు. పెట్టుబడిదారులను తీసుకురావడంలో ప్రభుత్వానికి మద్దతు ఇస్తారు. ప్రైవేట్ పెట్టుబడిని సృష్టించి మహిళలు, యువతకు ప్రయోజనం చేకూర్చే కొత్త ఉద్యోగాలను సృష్టిస్తారు.

# అమెరికాలోని టెక్సస్ లో హైవేపై ఎమర్జెన్సీ ల్యాండింగ్

**టెక్సాస్:** అమెరికాలో దక్షిణ టెక్సాస్ హైవేపై బుధవారం ఓ చిన్న ట్విన్ ఇంజిన్ ప్రొపెల్లర్ విమానం మూడు కార్లను ఢీకొట్టింది. ఆ విమానం హైవేపై ఎమర్జెన్సీ ల్యాండింగ్ కు ప్రయత్నించిన సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. ఒక చిన్న విమానం దక్షిణ టెక్సాస్ హైవేపై క్రాష్ ల్యాండింగ్ కు ప్రయత్నించింది. అంతకు ముందు తక్కువ ఎత్తులో ఎగురుతూ, రోడ్డుపై వెళ్తున్న పలు వాహనాలను ఢీ కొట్టింది. అనంతరం హైవే పై ఉన్న ఒక బ్రిడ్జిని ఢీ కొట్టి నిలిచిపోయింది. ఈ ప్రమాదంలో ఆ చిన్న విమానం రెండు ముక్కలైంది. విమాన శకలాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడడంతో ఆ హైవే పై భారీగా వాహనాలు నిలిచిపోయి, ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.టెక్సాస్ లోని విక్టోరియాలోని స్టేట్ హైవే లూప్ 463పై మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నలుగురికి గాయాలు కాగా, ముగ్గురికి ప్రాణాపాయం తప్పింది. నాలుగో వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక కేంద్రానికి తరలించారు. హైవేపై ఎమర్జెన్సీ ల్యాండింగ్ కు ముందు విమానం తక్కువగా ఎగురుతూ పలు వాహనాలను ఢీకొట్టింది. విమానం ప్రమాదానికి ముందు రోడ్డుపైకి దిగుతున్న దృశ్యాలను సోషల్ మీడియా ఫుటేజీలో చిత్రీకరించారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, పలువురికి గాయాలయ్యాయని విక్టోరియా పోలీస్ డిపార్ట్ మెంట్ డిప్యూటీ పోలీస్ చీఫ్ ఎలిన్ మోయా తెలిపారు. ఎమర్జెన్సీ రెస్పాండెంట్స్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు సహాయం చేసి శిథిలాలను తొలగించారు. ఈ ప్రమాదంతో హైవేపై ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ ప్రాంతానికి దూరంగా ఉండాలని డ్రైవర్లకు సూచించారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ కు దారితీసిన సంఘటనలను క్రోడీకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. నేషనల్ ట్రాన్స్పోర్టేషన్ సేఫ్టీ బోర్డు (ఎన్టీఎస్బీ)కి సమాచారం అందించి మరింత లోతుగా దర్యాప్తు చేయాలని భావిస్తున్నారు. ఆ విమానం క్రాష్ ల్యాండ్ కావడాన్ని కొందరు వాహనదారులు తమ స్మార్ట్ ఫోన్స్ లో చిత్రించి, సోషల్ మీడియా లో పోస్ట్ చేశారు. విమానం అకస్మాత్తుగా దిగడం, తరువాత కూలిపోవడం ఆశ్చర్యానికి గురిచేసిందని సాక్షులు వర్ణించారు. "అది అలా పడిపోవడం చూస్తే భయం వేసింది" అని పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక వ్యక్తి చెప్పారు. ప్రమాదం జరిగిన తర్వాత తాను విమానం వద్దకు వచ్చానని, పైలట్ స్పృహలో ఉన్నాడని, కానీ అతడిని బయటకు తీయలేకపోయానని వివరించారు

# నాలెడ్జి సొసైటీ లక్ష్యానికి లోబడి విద్యావ్యవస్థలో మార్పులు

**అమరావతి:** నాలెడ్జి సొసైటీ మన ప్రభుత్వ లక్ష్యం... ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. మానవ వనరుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడారు. "ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానాల ద్వారా అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు తేవాలి. ప్రైవేటు విద్యావ్యవస్థను తొక్కేయడం మన విధానం కాదు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యారంగాన్ని తీర్చిదిద్దాలన్నదే తమ ధ్యేయం. రాబోయే రోజుల్లో నాలెడ్జి ఎకానమీలో తెలుగు విద్యార్థులు నెం.1గా నిలవాలి. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో పేరెన్నికగన్న విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలకు ప్రత్యేక బృందాలను పంపి అక్కడ బోధన, అభ్యసన పద్ధతులపై అధ్యయనం చేయాలి.

# ఆచార్యుల పదవీవిరమణ వయసు పెంచాలి.

తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (టూటా) అధ్యక్షులు డా. ఏ పున్నయ్య.





**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, డిసెంబర్ 12:**

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల పదవీ విరమణ వయసును 60 నుంచి 65 సంవత్సరాలకు పెంచాలని తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏ పున్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ వైస్ ఛాన్సర్ ఆచార్య టీ.యాదగిరి రావు, రిజిస్ట్రార్ ఆచార్య యాదగిరి ద్వారా ప్రభుత్వానికి గురువారం విజ్ఞాపన పత్రాన్ని పంపారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పున్నయ్య మాట్లాడుతూ, నేడు తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నత విద్యాశాఖ పరిధిలో 12 వర్సిటీలున్నాయని వాటిలో 2,817 మంది ఆచార్యుల మంజూరు పోస్టులకు గాను కేవలం 757 మంది మాత్రమే పనిచేయడంతో, విశ్వవిద్యాలయాలలో బోధనతోపాటు పరిశోధనలో వెనుకబడినాయన్నారు. ఇప్పటి వరకు వివిధ విశ్వవిద్యాలయాల్లో 2,060 ఆచార్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే 75 శాతం ఆచార్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇక ప్రతినెలా ఉస్మానియా, జేఎన్టీయూహెచ్, కాకతీయ, తెలంగాణ, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయాల్లో ఇద్దరు ముగ్గురు చొప్పున పదవీ విరమణ పొందుతున్నారని, ఫలితంగా భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో న్యాక్ గ్రేడ్ అర్హత కోల్పోనున్నాయన్నారు. న్యాక్ గ్రేడ్ అర్హత కోల్పోవడంతో విశ్వవిద్యాలయాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిధులు కూడా అందక విశ్వవిద్యాలయాలన్నీ నిర్వీర్యం అవుతాయన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పంపిన కామన్ యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లును వెనక్కితీసుకొని, ఈ ప్రభుత్వం కొత్త కమిషన్ ఏర్పాటుకు మరింత సమయం పడుతుంది. కావున అనివార్యంగా ఆచార్యుల పదవి విరమణ వయసు పెంచనట్లయితే భవిష్యత్తులో విశ్వవిద్యాలయాల్లో అన్ని ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉండే పరిస్థితి సమీపిస్తుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 61కి పెంచారు. దాంతో వర్సిటీల్లోని బోధనేతర ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు ఆమేరకు పెరిగింది. గత ప్రభుత్వం విశ్వవిద్యాలయాల పట్ల అనుసరించిన వివక్ష కారణంగా విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఆచార్యులు అరవై ఏళ్లకే ఉద్యోగ విరమణ పొందుతున్నారని కేంద్రీయ విశ్వవిద్యాలయాల ఆచార్యుల పదవీ విరమణ వయసుతో సమానంగా రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఆచార్యుల వయసు పెంచాలని డిమాండ్ చేశారు. మరోవైపు వైద్య కళాశాలల్లో ఆచార్యుల వయసును గత ప్రభుత్వమే 65కి పెంచింది. ఇతర రాష్ట్రాల్లోనూ ఆచార్యుల వయసు 65కు పెంచారు. మన పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోనూ 65కు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం 60 సంవత్సరాలే ఉండటంతో వర్సిటీలు కునారిల్లుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ తక్షణమే ఆచార్యుల పదవీ విరమణ వయసు 65 సంవత్సరాల వరకు పెంచాలని తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి డాక్టర్ అడికే నాగరాజ్ , డాక్టర్ వాసం చంద్రశేఖర్, ఆచార్య అరుణ, ఆచార్య అపర్ణ, ఆచార్య సిహెచ్ ఆరతి, డాక్టర్ బాలకిషన్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ ప్రవీణ్ మామిడాల, డాక్టర్ ప్రసన్న శీలా, డాక్టర్ నీలిమ, డాక్టర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ వచనాలయాన్ని డిజిటల్ లైబ్రరీగా తీర్చిదిద్దుతాం.

- అధ్యక్షులు గడ్డం భక్తవత్సలం (ఢిల్లీ ).



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 12**

నగరం లోని రాష్ట్రపతి రోడ్ లోగల బాపూజీ వచనలయ కార్యాలయంలో గురువారం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యుల తో ఎన్నికల అధికారి ఎం ఎస్ ఆచార్య ప్రసంసా పత్రాన్ని అందచేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్బంగా బాపూజీ వచనలయ అధ్యక్షులు గడ్డం భక్తవత్సలం మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన బాపూజీ వచనాలయాన్ని డిజిటల్ లైబ్రరీగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు వేదికగా నిలబడి వారిని ఉత్తమ విద్యార్థులుగా ఉద్యోగులుగా తీర్చిదిద్దుతుంది అన్నారు. బాపూజీ వచనాలయంలో అన్ని ఎగ్జామ్ లకు ప్రిపేర్ అయ్యే బుక్కులను అందుబాటులో ఉంచామని అన్నారు. నగరంలోని బాపూజీ వచనాలయాలకు అన్ని వర్గాల ప్రజలు మరియు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించి అభివృద్ధికి తోడ్పాడలని కోరారు. ఈ వేదిక నిజమాబాద్ విద్యార్థులకు అండగా నిలబడుతుందన్నారు. కలసికట్టుగా ఉండి అభివృద్ధి చేసుకుందాం అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఎమ్మెస్ ఆచార్య మాట్లాడుతూ, శాంతియుత వాతావరణం లో ఎన్నికలు జరగడం ఆనందంగా ఉందన్నారు గెలిచిన అభ్యర్థులు అభివృద్ధి వైపు లేసి తెలంగాణలో మొదటి లైబ్రరీగా ఉంచాలని అన్నారు. గెలిచిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారులు పులి జైపాల్,నారాయణ, కార్యదర్శిగా మీసాల సుధాకర్ రావు, కోశాధికారిగా బి గంగాధర్ రావు, ఉపాధ్యక్షులుగా భవంతి దేవిదాస్, బోగా అశోక్, సంయుక్త కార్యదర్శిగా సాంబయ్య, దత్తాత్రి, కార్యవర్గ సభ్యులుగా లక్కం రెడ్డి, కొవ్వూరి జగన్, ఆమందు విజయ్, పుల్గమ్ హనుమండ్లు, అరెట్టి లక్ష్మి నారాయణ,కసుబ సంపత్,గందరి మహిపాల్ రెడ్డి,పాటి అనిల్ రెడ్డి,రుద్ర ప్రతాప్, గాదె మోహన్ రావు,మహ్మద్ కాయ్యుమ్, గోవింద్ ప్రసాద్ జ్వవార్, ప్రమాణ స్వీకారం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 12**



: ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం పరిశీలించారు. ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి, పెర్కిట్ లలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, తహశీల్దార్ గజానంద్, ఎంపీడీఓ శ్రీనివాస్ ఉన్నారు.

# 'లగచర్ల' రైతుకు సంకెళ్లు

హైదరాబాద్ సంగారెడ్డి అర్బన్, నిమ్స్, న్యూస్‌టుడే: వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి కేసులో నిందితుడు, రైతు హీర్యానాయక్‌ను సంగారెడ్డి జైలు నుంచి సంకెళ్లతో ఆసుపత్రికి తరలించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ వ్యవహారంలో జైలర్ సంజీవరెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. మరోపక్క జైలు సూపరింటెండెంట్ సంతోష్‌రాయ్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తాకి లేఖ రాశారు. ఛాతీలో నొప్పిగా ఉందని చెప్పడంతో గురువారం ఉదయం ఎస్కార్టు పోలీసులు హీర్యానాయక్‌ను సంగారెడ్డి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో ఆయనకు సంకెళ్లు వేసి ఉండటం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమైంది. ఈ ఉదంతంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. ఘటనపై ఆరా తీసిన ఆయన.. రైతుకు సంకెళ్లు వేసి తీసుకెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈమేరకు మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ సంగారెడ్డికి వెళ్లి విచారణ జరిపారు. కరుడగట్టిన లేదా పారిపోయే అవకాశమున్న నిందితులైతే తప్ప సంకెళ్లు వేసి తరలించొద్దని పలు సందర్భాల్లో సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసినా ఎస్కార్ట్ పోలీసులు అందుకు భిన్నంగా వ్యవహరించారు. లగచర్లలో అధికారులపై దాడి కేసులో అరెస్టయిన హీర్యానాయక్‌కు న్యాయస్థానం జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో సంగారెడ్డి జిల్లా కందిలోని కేంద్ర కారాగారానికి తరలించారు. బుధవారం ఛాతీలో నొప్పిగా ఉందని చెప్పడంతో జైలు అధికారులు సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరీక్షల అనంతరం ఇబ్బందేమీ లేదని వైద్యులు చెప్పడంతో తిరిగి జైలుకు తీసుకెళ్లారు. గురువారం ఉదయం మళ్లీ ఛాతిలో నొప్పిగా ఉందని చెప్పడంతో మరోసారి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో ఆయన చేతికి సంకెళ్లు వేసి ఉండటం విమర్శలకు దారితీసింది. మెరుగైన వైద్యం కోసం ఆయన్ను అక్కణ్నుంచి హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి.. అనంతరం నిమ్స్‌కు తరలించారు. ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని నిమ్స్ వైద్యులు వెల్లడించారు. హీర్యానాయక్ తండ్రి రూప్లానాయక్ తదితరులు ఆసుపత్రి గదిలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో కొంతసేపు వాగ్వాదం నెలకొంది. తన కుమారుడికి ఏదైనా హాని జరిగితే ముఖ్యమంత్రి ఇంటి ముందు ఆందోళన చేస్తామని రూప్లానాయక్ అన్నారు. జైలు సూపరింటెండెంట్ లేఖలో ఎన్నో తప్పులు..

రిమాండ్ ఖైదీ హీర్యానాయక్‌ను ఆసుపత్రికి తరలించేందుకు ఎస్కార్ట్ సిబ్బందిని పంపించాలంటూ సంగారెడ్డి జైలు సూపరింటెండెంట్ రాసిన లేఖలోని అంశాలు కలకలం రేపాయి. వాటిపై నిఘా వర్గాలు ఆరా తీస్తున్నాయి. సాధారణంగా కేసు నమోదు చేసిన పోలీస్ యూనిట్ నుంచి ఎస్కార్ట్ అడగాలి. హీర్యానాయక్‌పై వికారాబాద్ యూనిట్‌లో కేసు నమోదవగా.. సైబరాబాద్ పోలీసులను ఎస్కార్ట్ పంపాలని కోరారు. ఆయనపై సైబరాబాద్ కమిషనరేట్‌లోని బాలానగర్ పోలీస్‌స్టేషన్‌లో 153/2024 క్రైమ్ నంబర్‌తో కేసు నమోదైనట్లు ఆ లేఖలో చూపారు. వాస్తవానికి ఆ కేసు ఓ రోడ్డు ప్రమాదానికి సంబంధించినది. ఆ కేసుతో హీర్యానాయక్‌కు ఎలాంటి సంబంధం లేదు. ఆ కేసు మార్చి 19న 279 ఐపీసీ సెక్షన్‌తో నమోదైంది. అప్పట్లో బీఎన్ఎస్ చట్టమే అమల్లోకి రాలేదు. కానీ లేఖలో మాత్రం 191 బీఎన్ఎస్ చట్టం అని పేర్కొన్నారు.

# హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 12:**




సహజ వనరులపై బహుజాతి సంస్థలకు కాకుండా ప్రజలకు, అడవి పై ఆదివాసీలకు హక్కు ఉండాలని డిమాండ్ చేస్తూ జరిగే మానవ హక్కుల వేదిక పదవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మానవ హక్కుల వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది గొర్రెపాటి మాధవరావు పిలుపునిచ్చారు.

గురువారం నగరంలోని మానవ హక్కుల వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ రాష్ట్ర మహాసభల కరపత్రాలను గొర్రెపాటి మాధవరావు ఆవిష్కరించి, మాట్లాడారు. అనంతపురం జిల్లాలో ఈ నెల 14న మానవ హక్కుల వేదిక సంస్థగత మహాసభ ఉంటుందని, 15న వివిధ అంశాలపై సెమినార్లు ఉంటాయని అన్నారు. కులగణన ఎందుకు అవసరం అనే అంశంపై ఎస్ఎం సాహు సామాజిక విశ్లేషకులు, బస్తర్ లో మానవ హక్కుల ఉల్లంఘనాలు అనే అంశంపై మాలిని సుబ్రహ్మణ్యం స్వతంత్ర విలేకరి, ఎన్ఈపి 2020 కాషాయకరణ కార్పొరేటీకరణ అంశం పై వెంకటరమణమూర్తి చరిత్ర విశ్రాంత అధ్యాపకులు వివరిస్తారని తెలిపారు.

ఆశ అంతమైతే సమస్తం కోల్పోతాం అన్న పాలస్తీనా కవి మహమ్మద్ దర్విష్ పిలుపు కొనసాగింపుగా ఆశ నిశ్చయాలతో మానవ హక్కుల వేదిక తన కార్యచరణను ఈ మహాసభల్లో రూపొందించుకోబోతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాల మీద అప్రకటిత నిర్బంధాన్ని కొనసాగిస్తున్నాయని, మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. రాజ్యాంగాన్ని తిరిగి రచించాలన్న కుటిల ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ఉందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని అందులో భాగంగానే లగిచర్ల తదితరులు ఘటనలు జరిగాయని ప్రజా ఉద్యమాలకు ప్రభుత్వాలు వెనకడుగు వేయాల్సిందేనని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొ%శీ%ట్యాల రమేష్, జిల్లా కోశాధికారి ఆకుల సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు మీనా సహని గారు అడ్వకేట్, జి.అన్వేష్ అడ్వకేట్, కృష్ణ గోపాలరావు గారు విశ్రాంత న్యాయమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఐడీఓసీలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన అదనపు కలెక్టర్.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, డిసెంబర్ 12 :**



సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని ఆయా ప్రభుత్వ శాఖల కార్యాలయాలను అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. జిల్లా విద్య, వైద్యారోగ్య, పౌర సరఫరాలు, సహకార, పరిశ్రమలు తదితర శాఖల కార్యాలయాలను సందర్శించి అధికారులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. వివిధ పనుల కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలతో సామరస్యంగా వ్యవహరిస్తూ, సంతృప్తికరంగా సేవలు అందించాలని హితవు పలికారు. కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఆయా శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

# టియు ఇంటర్ కాలేజ్ వాలీబాల్ పోటీలు ప్రారంభం.

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, డిసెంబర్ 12:**





తెలంగాణ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ వాలీబాల్ మెన్ , ఉమెన్ చాంపియన్షిప్ 2024, పోటీలను యూనివర్శిటీ ప్లే గ్రౌండ్ లో వైస్ ఛాన్సర్ ఆచార్య టి యాదగిరిరావు, రిజిస్టర్ ఆచార్య ఎం యాదగిరి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ ఆచార్య టి యాదగిరిరావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేయాలనే సంకల్పంతో ఉందని తెలిపారు. తెలంగాణ విశ్వవిద్యాలయం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని, క్రీడాకారుల ప్రతిభను గుర్తించి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడం విశ్వవిద్యాలయ ఉద్దేశమని పేర్కొన్నారు. అందుకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందని హామీ ఇచ్చారు. రిజిస్ట్రార్ ప్రో. ఎం యాదగిరి మాట్లాడుతూ, విద్యతో పాటు సమాంతరంగా క్రీడలు ఎల్లవేళలా నిర్వహించాలని ఆటల వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలియజేయడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు ప్రతిరోజు గేమ్స్ ప్రాక్టీసు చేసి విశ్వవిద్యాలయానికి గుర్తింపు తేవాలని సూచించారు. ఈ టోర్నమెంట్ లో ఉమ్మడి జిల్లాల 13 కళాశాల నుండి పురుషులు మరియు 11 కళాశాల నుండి మహిళ క్రీడాకారినులు సుమారు 150 మంది పాల్గొన్నారు. వాలీబాల్ పురుషుల విన్నర్స్ గా తెలంగాణ విశ్వవిద్యాలయం రన్నర్స్ గా గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నిజాంబాద్ నిలిచింది మహిళల విభాగంలో విన్నర్స్ గా జిజి కాలేజ్ నిజాంబాద్ కైవసం చేసుకోగా రన్నర్స్ గా టీజీ డబ్ల్యూ ఆర్ డి సి ఆర్మూరు నిలిచింది. ఈ టోర్నమెంట్ లో విజేతలకు మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ డైరెక్టర్ డాక్టర్ జి బాలకృష్ణ ప్రదానం చేశారు. ఈ టోర్నమెంట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ డాక్టర్ బి ఆర్ నేత , మరియు ఫిజికల్ డైరెక్టర్స్ డా. బాలమని, రమ, రూప, అంజలి, అనిల్ కుమార్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.



# పెళ్లిలో అదిరిపోయే స్టెప్పులేసిన శోభిత

అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ జంట ఈ నెల 4న వివాహంతో ఒకటయ్యారు. అన్నపూర్ణ స్టూడియోలో కొద్దిమంది బంధువులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రస్తుతం శోభితకు సంబంధించిన వీడియో నెట్టింట్ వైరల్‌గా మారింది. పెళ్లి కూతురు గెటప్‌లో ఉన్న శోభిత పాటకు స్టెప్పులేసింది. అల్లు అర్జున్ 'సరైనోడు' చిత్రంలోని 'బ్లాక్ బస్టర్' సాంగ్‌కు స్టెప్పులేసింది. ఈ సందర్భంగా శ్రద్ధా నాకు పెళ్లవుతోంది.. నాకు సిగ్గేస్తోందంటూ.. అదే సమయంలో ఈ పాట ప్లే కావడంతో శోభిత స్టెప్పులేసింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతున్నది. ఈ వీడియోను చూసిన పలువురు శోభితను ప్రశంసించారు. పెళ్లిని బాగా ఎంజాయ్ చేశారని.. సంతోషంగా కనిపిస్తున్నారని పలువురు కామెంట్స్ చేయగా.. సింప్లీ సూపర్బ్ డ్యాన్స్ అంటూ మరికొందరు స్పందించారు. సమంతతో నాగ చైతన్య విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత శోభితతో రిలేషన్‌లో ఉన్నారు.

# పెళ్లికి సిద్ధమైన సమంత



2025 ప్రేమించే భాగస్వామి అంటూ పోస్టు స్టార్ నటి సమంతతో విడాకుల అనంతరం అక్కినేని నాగచైతన్య రెండో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గతవారం శోభితతో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో సమంత సైతం మరో పెళ్లికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు సామ్ షేర్ చేసిన ఇన్‌స్టా పోస్ట్ ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. 2025లో నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని, పిల్లల్ని కోరుకుంటున్నట్లు ఆ పోస్ట్‌లో ఉంది. వృషభ, కన్య, మకర రాశి వారు 2025లో వీటిని పొందే అవకాశం ఎక్కువగా ఉంది అంటూ సామ్ ఓ పోస్ట్ తన ఇన్‌స్టాలో షేర్ చేశారు. ఆ పోస్ట్‌లో 2025 ఏడాదిలో ఈ మూడు రాశుల వారికి ఎలా ఉందో తెలియజెప్పే జాబితాను పంచుకుంది. ఈ మూడు రాశుల వారు వచ్చే ఏడాది బిజీబిజీగా గడుపుతారని సామ్ షేర్ చేసిన జాబితాలో ఉంది. అంతేకాదు ఈ రాశుల వారు వృత్తిపరంగా మెరుగుపడతారని, బాగా డబ్బులు సంపాదిస్తారని కూడా ఉంది. ఇంకా నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని పొందుతారట. పిల్లల్ని కూడా పొందుతారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న లక్ష్యాలను కూడా పూర్తి చేస్తారట. ఆదాయ మార్గాలు పెంచుకోవడం, మరిన్ని అవకాశాలు సొంతం చేసుకుని మానసికంగా, శారీరకంగా బలంగా ఉంటారని అందులో ఉంది. ఇందులో ఉన్నవన్నీ జరగాలని కోరుకుంటున్నట్లు సామ్ ఈ

# బన్నీ నా బంగారం : రాజేంద్రప్రసాద్






అల్లు అర్జున్ నటించిన పుష్ప చిత్రంపై నటకిరీటి రాజేంద్రప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. మ్యాగీ దర్శకత్వంలో శ్రీరామ్, మౌనిక రెడ్డి, అర్జున్ అంబటి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న వెబ్ సిరీస్ హరికథ(%ఖుతీఅఎ్ఞఘు%). ఇందులో రాజేంద్రప్రసాద్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. అయితే ఈ సిరీస్ ప్రీ రిలీజ్ వేడుకలో పాల్గొన్న నటకిరీటి మాట్లాడుతూ.. కలియుగంలో వస్తున్న కథలు చూస్తున్నారు కదా.. నిన్న కాక మొన్న చూశాం.. వాడెవడో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే దొంగ (పుష్ప సినిమాలో అల్లు అర్జున్ పాత్ర).. వాడు హీరో.. హీరోల్లో అర్థాలు మారిపోయాయి.. నాకున్న అదృష్టం ఏంటంటే 48 సంవత్సరాలుగా నేను సమాజంలో మన చుట్టూ ఉన్న ట్వంటి పాత్రలతో డిఫరెంట్ హీరో అనిపించుకున్నా.. అంటూ కామెంట్ చేశాడు. అయితే రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలు పుష్ప 2 ది రూల్ మూవీని ఉద్దేశించి చేసినవే ఈ వ్యాఖ్యలు అంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. దీంతో ఈ వివాదం ముదరడంతో తాజాగా క్లారిటీ ఇచ్చాడు. తాను అల్లు అర్జున్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయలేదని తెలిపాడు. అల్లు అర్జున్ నా కొడుకు లాంటి వాడు. అతడిని అలా అంటానా. బన్నీ నువ్వు నా బంగారం లవ్ యూ అంటూ రాజేంద్రప్రసాద్ తెలిపాడు. నేను పుష్ప సినిమాపై నెగిటివ్‌గా మాట్లాడానని వచ్చిన వార్తలు చూసి నవ్వుకున్నాను. ఇన్ని సంవత్సరాలుగా ఒక్క వివాదం లేదు కాదా కొత్తగా ఇది వచ్చింది అంటూ ఎంజాయ్ చేశాను. కానీ ఇది చేసింది ఎవరో కానీ వాడికి ఒక్కటే చెబుతున్నాను. అది అల్లు అర్జున్‌ను ఉద్దేశించి అనలేదు. వాడు నా కొడుకు లాంటి వాడు అంటూ చెప్పుకోచ్చాడు.

# అభిమానులకు అజిత్ విజ్ఞప్తి

తమిళ అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్ తన అభిమానులకు మరోసారి విజ్ఞప్తి చేశాడు. తనను (కడవులే అజిత్) దేవుడు అజిత్ అని పిలవవద్దని తెలిపాడు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా స్పెషల్ నోట్ విడుదల చేశాడు. ఇటీవల మూవీ ఈవెంట్‌లలో లేదా మీటింగ్స్‌లలో నన్ను (కా.. అజితే) కడవులే అజిత్ అని పిలుస్తున్నారు. ఈ పిలుపు నాకు ఇబ్బందిగా అనిపిస్తుంది. నేను ఇలాంటివి జీర్ణించకోలేకపోతున్నాను. దయచేసి ఇలా పిలవడం ఆపండి. నేను నా పేరుతో మాత్రమే పిలవడానికి ఇష్టపడతాను. అజిత్ అని పిలవండి చాలు.. ఇతరులను ఇబ్బంది పెట్టకుండా కష్టపడి పని చేయండి. మీ ఫ్యామిలీని జాగ్రత్తగా చూసుకోండి మరియు చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఉండండి. అంటూ అజిత్ రాసుకొచ్చాడు. అయితే అజిత్ ఇంతకుముందు కూడా ఇలాంటి ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. తనను తలా అని పిలవవద్దంటూ అభిమానులను కోరాడు. దీంతో అభిమానులకు మళ్లీ విజ్ఞప్తి చేయడంతో ఈ విషయం తమిళ ఇండస్ట్రీలో ఆసక్తికరంగా మారింది. సినిమాల విషయానికి వస్తే.. అజిత్ ప్రస్తుతం 'విదా ముయార్చి' సినిమాతో పాటు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. 'విదా ముయార్చి' సినిమాకు మాగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయిక నటిస్తుంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాకు 'మార్క్ ఆంటోని' ఫేమ్ అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది.





# కంబ్యాక్ లో బుట్టబొమ్మ మనసు గెలిచిన చిత్రం!

టాలీవుడ్ ని కాదని బాలీవుడ్ కి వెళ్లిన పూజాహేగ్డే అలియాస్ బుట్టబొమ్మ ఎంత వేగంగా వెళ్లిందో అంతే వేగంగా మళ్లీ పెవీలియన్ చేరిన సంగతి తెలిసిందే. లక్కీగా అమ్మడు అక్కడ ఎక్కువ సమయం వృద్ధా చేయకుండా సౌత్ ఇండస్ట్రీకి తిరిగి వచ్చింది. సాధారణంగా ఇలా వెళ్లి వచ్చిన వారికి తిరిగి అవకాశాలు ఇవ్వడం అన్నది అంత వీజీ కాదు. ఎంతో అదృష్టం ఉంటే తప్ప సాధ్యం కాదు. ఆవిషయంలో బుట్టబొమ్మ లక్కీ గాళ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు.కంబ్యాక్ లో స్టార్ హీరోలతోనే అవకాశాలు అందుకుంటుంది. తెలుగులో నాగచైతన్యతో ఓ సినిమాకి సైన్ చేసింది. కోలీవుడ్ లో సూర్య 44వ చిత్రంలోనూ ఈ అమ్మడే హీరోయిన్. దళపతి విజయ్ 69వ చిత్రంలో సైతం పూజానే హీరోయిన్. ఇవి చేతిలో అధికారికంగా ఉన్న ప్రాజెక్ట్ లు. అనధికారంగా ఇంకా మూడు నాలుగు సినిమాలకు కమిట్ అయినట్లు సమాచారం. అమ్మడు మాలీవుడ్ కి కూడా ఎంట్రీ ఇస్తుంది.అయితే వీటన్నింటిలో కల్లా బుట్టబొమ్మ మనసుకు దగ్గరైన రోల్ ఏది అంటే సూర్య 44వ చిత్రం అంటోంది. ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమా గురించి విషయాలు పంచుకుంది. ప్రేమ, యుద్ధం, నవ్వు చుట్టూ తిరిగే కథ ఇది. ఈ మూడు అంశాల్ని ఆధారంగా చేసుకుని ఇంత వరకూ సినిమా రాలేదు. ఈ కథకు నా పాత్ర వెన్నుముఖ. ఇంత ప్రాధాన్యత ఉన్న దక్కడం నిజంగా అదృష్టం అనే చెప్పాలి అని తెలిపింది.సూర్య 44వ చిత్రాన్ని కార్తీక్ సుబ్బరాజ్ తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. దర్శకుడిగా కార్తీక్ ప్రత్యేకమైన గుర్తింపు ఉంది.



# ప్రతి ఇంట్లో సమస్యలు ఉంటాయి

**నా తల్లి ఆస్పత్రిలో లేదు**
**మాట్లాడటానికి నేను సిద్ధం : మంచు మనోజ్**

టాలీవుడ్ యాక్టర్ మంచు మోహన్ బాబు ఫ్యామిలీ వార్ సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే మోహన్‌బాబు, కుమారుడు మంచు మనోజ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా.. ఈ వ్యవహారంలో ఇప్పటికే మంచు మనోజ్, మోహన్ బాబు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. తాజాగా ఈ కేసులో మంచు మనోజ్ రాచకొండ సీపీ ఎదుట విచారణకు హాజరయ్యాడు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తిరుపతిలో వినయ్ చేసే పనులు తనకు నచ్చడం లేదన్నాడు. నా తల్లి ఆస్పత్రిలో లేదు.. ఇంట్లోనే ఉన్నారు..నా తల్లి ఆస్పత్రిలో ఉన్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కూర్చుని మాట్లాడుకోవడానికి నేను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశాడు. మిగితా విషయాలు తర్వాత మాట్లాడుతానంటూ చెప్పాడు మనోజ్. కాగా పోలీసుల నోటీసులను సవాలు చేస్తూ మోహన్ బాబు హైకోర్టులో లంఛ్ మోషన్ పిటిషన్ వేశాడు. తనకు భద్రత కల్పించాలని కోరాడు. కాసేపట్లో పిటిషన్‌పై విచారణ జరుగనుంది. మంచు కుటుంబంలో ఇంటి గొడవలు కాస్తా పోలీసు కేసులు, ఘర్షణలకు దారితీశాయి. మంగళవారం జల్‌పల్లిలోని మోహన్ బాబు ఇంటి వద్ద కొనసాగిన హైడ్రామాలో రాత్రి అక్కడికి వెళ్లిన జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి చేయడం ఉద్రిక్తతకు దారి తీసిన విషయం తెలిసిందే. ఈ దాడిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జర్నలిస్టులు ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ఆందోళనకు దిగారు.

**ప్రతి ఇంట్లో సమస్యలు ఉంటాయి**
**విషయాన్ని సెన్సేషనల్ చేయకండి అంటూ విష్ణు విజ్ఞప్తి**

ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు.. అతడి కుమారుడు మంచు మనోజ్‌ల మధ్య గొడవ జరుగుతున్న విషయం తెలిసిందే. కుటుంబ వివాదం నేపథ్యంలో ప్రస్తుతం మోహన్ బాబు ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. అయితే ఈ విషయంపై తాజాగా మోహన్ బాబు పెద్ద కొడుకు మంచు విష్ణు స్పందించాడు. ప్రతి ఇంట్లోనూ సమస్యలు ఉంటాయి. ఆ సమస్యలు పరిష్కారం అవ్వాలని పెద్దలు కోరుకుంటారు. ఈ విషయంలో ఎవరో ఒకరు తగ్గుతారు అనేది ఒక హోప్ ఉంది. ఈ విషయంపై మాట్లాడటానికి చాలా ఎమోషనల్ అవుతున్నాను. మా నాన్న ఏదైనా తప్పు చేసి ఉంటే అది మమ్మల్ని విపరీతంగా ప్రేమించడం. నేను మీడియా మిత్రులకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా. ఈ విషయాన్ని సెన్సేషన్ చేయకండి. ప్రజల్లో మాకు గుర్తింపు ఉంది. ప్రజల్లోకి తీసుకువెళ్లడం కరెక్టే కానీ కొంతమంది వారి లిమిట్స్ దాటి వ్యవహారిస్తున్నారు. దీని వలన మా అమ్మ ఆస్పత్రిలో చేరింది. ఇంటికి పెద్ద కొడుకుగా నేను చాలా బాధపడుతున్నా. నిన్న జరిగిన ఘర్షణలో మా నాన్నకు కూడా గాయాలు అయ్యాయి. నేను కన్నప్ప పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కోసం అమెరికాలో ఉన్నప్పుడు ఇంట్లో గొడవ జరుగుతుందని నాకు ఫోన్ వచ్చింది. ఈ విషయం తెలియగానే అన్నీ ఆపుకోని వచ్చేశాను. కుటుంబం ఇంపార్టెంట్. నిన్న మార్నింగ్ ఇక్కడికి వచ్చాను. నేను లేని మూడు నాలుగు రోజుల్లో ఇంత జరిగింది. నిన్న జరిగిన ఘటనలో ఒక రిపోర్టర్‌కు గాయలు అయ్యాయి. ఇది అనుకోకుండా జరిగింది. ఉద్దేశపూర్వకంగా ఎవరిని హర్ట్ చేయాలి అనుకోలేదు దయచేసి మా నాన్నపై దుష్ప్రచారాలు చేయొద్దు అంటూ విష్ణు కోరాడు.

**నాన్న అంటే ఎంతో ఇష్టం**
**మంచు మనోజ్ పోస్టు వైరల్**

ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు.. అతడి కుమారుడు మంచు మనోజ్‌ల మధ్య గొడవ జరుగుతున్న విషయం తెలిసిందే. కుటుంబ వివాదం నేపథ్యంలో ప్రస్తుతం మోహన్ బాబు ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. అయితే తాజాగా మీడియాతో మాట్లాడిని మంచు మనోజ్ నాన్న అంటే తనకు ప్రాణం అని. మా నాన్న నాకు ఎప్పటికి దేవుడే అంటూ ఎమోషనల్ అయ్యాడు. అంతేగాకుండా.. మా నాన్నను అన్న విష్ణు.. వినయ్ అనే వ్యక్తి కలిసి ట్రాప్ చేసి.. నా నుంచి అతడిని దూరం చేస్తున్నారని తెలిపాడు. అయితే మోహన్ బాబు ప్రస్తుతం ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. మంగళవారం జరిగిన దాడిలో అస్వస్థతకు గురవ్వడంతో మోహన్ బాబు ఆస్పత్రిలో చేరాడు. ఆయన ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని.. గుండె కొట్టుకోవడంలో హెచ్చుతగ్గులు ఉన్నాయని వైద్యులు తెలిపారు. ఇదిలావుంటే మంచు మనోజ్‌కి తన నాన్నంటే ఎంత ప్రేమనో చెప్పడానికి అతడు క్రియేట్ చేసిన ఒక పాత వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మోహన్ బాబు పుట్టినరోజు సందర్భంగా యానిమల్ సినిమాలోని నాన్న నువ్వు నా ప్రాణం అనే సాంగ్ మీద వీడియోను పెట్టాడు మనోజ్. లైఫ్‌లో నువ్వు నేర్పినా పాఠాలకు.. నా జీవితానికి ధన్యవాదాలు.. పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్నా అంటూ రాసుకోచ్చాడు. అయితే ఈ వీడియోను ఇప్పుడు వైరల్ చేస్తున్నారు నెటిజన్లు. కాగా ఈ వీడియోను మీరు చూసేయండి.

**మోహన్‌బాబు స్థిమితంగా లేరు : ఆస్పత్రి వైద్యులు**

మంచు మోహన్ బాబు మంగళవారం రాత్రి ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులు ఇవాళ హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. మోహన్ బాబు ఆరోగ్య పరిస్థితి స్థిమితంగా లేదని తెలిపారు. 'మోహన్ బాబు స్థిమితంగా లేరు. మానసికంగా బాధపడుతున్నారు. ఏం జరుగుతోందో అర్థం చేసుకోలేని స్థితిలో ఉన్నారు. ఆయన ఎడమ కంటి కింద కమిలినట్టు గాయమైంది. కుడివైపు కంటి కింద వాపు గుర్తించాం. ఇవాళ సిటిస్కాన్ చేయబోతున్నాం. ఆయన హైబీపీతో బాధపడుతున్నారు. హార్ట్ రేట్ కూడా ఎక్కువగా ఉంది. మరో రెండు రోజులు ఆయనకు ఆసుపత్రిలో చికిత్స చేయాల్సిన అవసరం ఉంది' అని కాంటినెంటల్ వైద్యులు వెల్లడించారు.